**Dr.G.Leelavathi , Asst. Professor Acted as One of the Judges for Group Discussion (OASIS MISSAL PROJECT) A Unique Indian Young Leadership Development Project under the Guidance of Commissioner of Collegiate Education, Hyderabad, Telangana state on 29.11.2022**






# వర్చువల్ మోడ్ ద్వారా ఎన్‌వైకే,ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో యూత్ పార్లమెంట్ నిర్వహణ




**ఖమ్మం,ఫిబ్రవరి 20, (ఉత్కంఠం ప్రతినిధి) :** నెహ్రూ యువ కేంద్ర ప్రతీ యేటా నిర్వహించే జాతీయ స్థాయి యూత్ పార్లమెంట్ ( ఉపన్యాస పోటీ ) కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువకేంద్ర ఖమ్మం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల (11 జిల్లాల) యువజనులకు ఆన్లైన్ వర్చువల్ మోడ్ ద్వారా యూత్ పార్లమెంటు ఫెస్టివల్ కార్యక్రమం ఈరోజు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు జరిగిందని జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎర్ర విజయ్ కుమార్, హిందీ పండిట్ లెక్చరర్ డాక్టర్ లీలావతి, కవి, రచయిత్రి, రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రామలక్ష్మి, డాక్టర్ బుస్సా లక్ష్మీనారాయణ, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపెల్లి మధు లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ నెల 17/18 వ తేది లలో ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకున్న అభ్యర్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. మొత్తము పదకొండు జిల్లాల నుండి ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా సుమారు 854 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా ఆన్లైన్ పోటీలో 152 మంది పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొన్న వారు 1. ఇన్ క్రెడిబుల్ ఇండియా, 2. స్వచ్ఛ భారత్ - స్వస్థ భారత్, 3.బేటీ బచావ్ బేటీ పడావ్, 4. డిజిటల్ ఇండియా, 5.ఆయుష్మాన్ భారత్, 6. స్కిల్ ఇండియా అనే ఆరు అంశాలపై మాట్లాడడం జరిగింది. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుంది. మొత్తం 11 జిల్లాల నుండి 22 మందిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయుడం జరిగిందని తెలిపారు.